

# సూర్య

www.suryaa.com


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

18 వ వసంతంలోకి

శుక్రవారం 25 ఏప్రిల్ 2025


# నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రి, దామోదర రాజనర్సింహా, ఎమ్మెల్యే సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పట్టణ కేంద్రంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ శాసనసభ్యులు తూర్పు జయప్రకాష్ రెడ్డి జగ్గా రెడ్డి కుమార్తె తూర్పు జయశ్రీ రెడ్డి నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వైద్యరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం రామాలయంలోని సీతారాములస్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ తెలంగాణరాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మేట్టు సాయికుమార్ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి మరియు సహచర ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదాల పరిష్కారమే భూభారతి చట్టం లక్ష్యం

## : రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్



- భూ భారతి చట్టం అందరికీ అనుకూలం
- ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకూడదు
- ప్రభుత్వ భూములు కాపాడుకోవాలి
- ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తాం
- నష్టం జరిగిన రైతులను ఆదుకుంటాం
- భూమి పై అవగాహన ఉన్న వారి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం



- భూ భారతి 2025 చట్టం పై అవగాహన కల్పిస్తున్నాం : జిల్లా కలెక్టర్.మను చౌదరి
- ఈ నెల 17 నుండి 30 వరకు అవగాహన సదస్సులు
- ఏప్రిల్ 14 న భూ భారతి పోర్టల్ ప్రారంభం
- రికార్డుల్లో సవరణకు ఆప్షన్ ఉంది
- సర్వే హద్దులపై భూదార్ కార్డు వస్తుంది

మిగతా 8లో

# కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



మునిపల్లి మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దగోపులారం లో గురువారం నాడు కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఏమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీర దారుఢ్యానికి దోహదపడుతాయన్నారు. అందుకు క్రీడల్లో యువత రాణించినప్పుడే సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ముఖ్యంగా యువత ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్, మాజీ ఎంపీపీ చంద్రయ్య, మండల యువత అధ్యక్షుడు ఆనంద్, నాయకులు బాగయ్య, అంజి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల వివరాలు కలెక్టరేట్ వెబ్‌సైట్‌లో ఉంచాలి



కలెక్టరేట్ మేజర్ న్యూస్..... జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, డెంటల్ క్లినిక్స్ వివరాలను జిల్లా కలెక్టరేట్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి తెలిపారు.క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 ప్రకారం ఈ వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు ఆమె గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రజల సౌకర్యార్థం వీటి సమాచారం అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ప్రైవేట్ వైద్య సంస్థలపై ఎలాంటి ఫిర్యాదులు ఉంటే సంబంధిత ఆధారాలతో జిల్లా వైద్యాధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఆరోగ్య సేవల నాణ్యతపై ప్రజలు స్పందించాల్సిన అవసరం ఉందని, నిబంధనలకు లోబడేలా సంస్థలను పర్యవేక్షిస్తున్నామని డాక్టర్ గాయత్రీ దేవి పేర్కొన్నారు. .

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : పోలీస్ కమిషనర్.అనురాధ

**- ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు - కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలి**

**- వేసవిలో చోరీల నియంత్రణకు అన్ని చర్యలు - పగలు/రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు**

**- ఇంటి పరిసరాల్లో తాళం చెవి పెట్టరాదు - అనుమాన స్పద వ్యక్తులను ఇంటి లోకి రానివ్వరాదు**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వేసవి కాలం.. పెరిగిన ఎండలు.. పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు, ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారనీ పోలీస్ కమీషనర్ అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.వేసవిలో విహార యాత్రలు, తీర్థ యాత్రలు, ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ లో తెలపాలన్నారు.ఊళ్లకు వెళ్ళేవారు ఇంటిని గమనించమని ఇరుగు/పొరుగు నమ్మకస్తులైన వారికి చెప్పి వెళ్లాలని తెలిపారు.సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేను సైతం/ కమ్యూనిటీ, అనే కార్యక్రమం ద్వారా ప్రజలు ప్రజాప్రతినిధుల, సి.ఎస్.ఆర్ దాతల సహకారంతో జిల్లాలో ఇప్పటి వరకు 6,500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించడం జరిగిందన్నారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. కిటికీల వద్ద ఇంటి తాళాలు పెట్టి నిద్రించకూడదన్నారు.ఇంటి కిటికీలను మూసివేయాలనీ ,వాటికి ఉన్న బోల్టులు సక్రమంగా ఉన్నాయో లేదో ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలన్నారు. బంగారు ఆభరణాలు ధరించి ఆరుబయట నిద్రించకూడదన్నారు.ఇంట్లో పడుకున్నా కిటికీలు తెరిచి ఉండే వైపు పడుకోరాదన్నారు. దుస్తుల్లో డబ్బులు పెట్టి కిటికీలకు, తలుపులకు తగిలించరాదని చెప్పారు.వేసవిలో కిటికీకు తెరిచి నిద్రిస్తుంటారు. దొంగలు కిటికీల్లోంచి నీళ్లు చల్లి బయటకు రాగానే దోచేస్తారన్నారు.డాబాలు, ఆరుబయట చల్లగాలికి పడుకున్న వారి ఇళ్లలో దొంగతనాలు జరిగే అవకావాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. రాత్రి సమయాల్లో ఆరుబయట పడుకోవడం దొంగలకు తాళం ఇచ్చినట్టే అవుతుందన్నారు. వీలునంత వరకూ ఇంట్లోనే పడుకోవడం ఉత్తమం అన్నారు. ఇంటి ఆవరణలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, పెంపుడు కుక్కలను సాకడం ఉత్తమం అని అన్నారు 10 మేడపై నిద్రించే వారు ఒంటిపై నగలు వేసుకుంటే దొంగలు నగలు లాక్కెళ్లే ప్రమాదం ఉన్నందున నగలు ధరించరాదన్నారు. పగటి వేళల్లో ఎక్కువగా ఇంటికి వచ్చి బంగారాన్ని మెరుగుపెడతామని చెప్పేవారిని నమ్మవద్దన్నారు.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలన్నారు.మహిళలు బయటకు వెళ్లే సమయంలో మెడచుట్టూ కొంగు కప్పుకొని వెళ్లాలని సూచించారు. సాధ్యమైనంతా వరకు బంగారాన్ని ప్రదర్శించవద్దన్నారు. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలన్నారు. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్ పాల వారిని రావద్దని చెప్పాలన్నారు. పని మనుషులను ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలని తెలిపారు.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదన్నారు. తాళం చెవి ఇంటి పరిసర ప్రాంతాలలో పెట్టకూడదన్నారు. అనుమానాస్పద వ్యక్తులను ఇంట్లోకి రానివ్వకూడదన్నారు. అపార్ట్మెంట్లలో కాలనీలలో నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలన్నారు. వేసవిలోని అమావాస్య రోజుల్లో దొంగతనాలకు ఎక్కువగా ఆస్కారం ఉంటుందన్నారు. దొంగలు ముందుగా పగటి వేళల్లో కాలినడకన, నెంబర్ లేని వాహనాలపై సంచరిస్తూ రెక్కీ నిర్వహించి.. అవకాశం ఉన్న ఇంట్లో దొంగతనాలు చేస్తారని అన్నారు. ఇంకా తెరిచి ఉన్న కిటికీల ద్వారా పొడవాటి కర్ర సహాయంతో ఇంట్లో ఉన్న వస్తువులను, కొక్కానికి వేసిన బట్టలు, బ్యాగులు బయటకు తీసి అందులో ఉన్న నగలు, నగదును దోచేస్తారన్నారు. సాధారణ భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.వేసవి కాలంలో తాళం వేసిన ఇండ్లు, ఇంటి ముందు పార్కింగ్ చేసిన వాహనాలు, ఆటోలను దొంగలు తస్కరిస్తారన్నారు. జన సంచారంతో కూడిన బస్‌స్టేషన్‌లు, పార్కులు, గార్డెన్స్, కళాశాలలు, షాపుల ముందు నిలిపిన వాహనాలు చోరీ అవుతాయన్నారు. ఆరుబయట వాహనాలకు హాండిల్‌లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. శుభకార్యాల్లో బంధువుల్లా కలిసిపోయి దృష్టి మరల్చి దొంగతనాలు చేస్తారని అన్నారు.ఒంటరిగా వెళ్లే మహిళల మెడ నుంచి గోల్డ్ చైన్‌ను దొంగిలించడం వంటివి జరుగుతాయన్నారు. అప్రమత్తంగా ఉండాలని ,బయటకు ఒంటరిగా వెళ్తున్నప్పుడు బంగారు నగలను ధరించకపోవడం ఉత్తమమని చెప్పారు.పగటి వేళల్లో కాలనీల్లో చిరువ్యాపారుల్లా, సేల్స్ రిప్రజెంటేటివ్‌ల్లా, అడ్రెస్ కోసం వెతుకుతున్న వారిలా పర్యటిస్తూ రెక్కీ నిర్వహిస్తారన్నారు. అనుమానాస్పద వ్యక్తులుంటే స్థానిక పెట్రోలింగ్ పోలీసులకు మరియు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊలకు వెళ్లేవారు విలువైన వస్తువులు వెంట తీసుకెళ్లాలన్నారు. బ్యాగుల్లో బంగారు నగలు, డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలన్నారు. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారనీ అన్నారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంట్‌ను ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు.ఎక్కువగా శబ్ధం వచ్చే కూలర్లు వాడకూడదని ,దొంగల అలికిడి వినిపించదన్నారు. అనుమానాస్పద వాహనాల్లో ప్రయాణించరాదన్నారు. వీలైతే ఇంటి ఆవరణలో పెంపుడు కుక్కలను కట్టేయాలన్నారు. ఇంట్లో ఎటువంటి శబ్దం, అలికిడి వినిపించినా వెంటనే అప్రమత్తం కావాలని,అలసత్వం ప్రదర్శించరాదన్నారు.వృద్ధులు, మహిళలు, చిన్నారులు రాత్రి వేళ ఒంటరిగా ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు.

చిన్నారుల మెడలో ఎక్కువగా బంగారం ఉంచడం శ్రేయస్కరం కాదన్నారు. అపరిచిత వ్యక్తులకు ఇళ్లు అద్దెకు ఇవ్వకుండా జాగ్రత్త పడాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే ఆరాతీయడం, వారి ఫోన్ నెంబర్లను, వివరాలను సేకరించాలి. దీని ద్వారా చోరీలు జరిగే అవకాశాలను నివారించవచ్చునని తెలిపారు. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలన్నారు. తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ పోలీస్ సిబ్బంది యొక్క నెంబర్ దగ్గర పెట్టుకోవాలన్నారు. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం అవుతుందన్నారు. ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిదన్నారు. కాలనీలలో/గ్రామాలలో అనుమానాస్పద, కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే 100 డయల్ లేదా సిద్ధిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# మెరుగైన సేవలు అందించాలి

## : ఆర్ టి సి డిపో మేనేజర్‌రఘు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట మరియు దుబ్బాక డిపోల అన్ని రకాల ఉద్యోగుల వృత్తి నైపుణ్యాన్ని,కృషిని గుర్తించి గౌరవించాలనే ఉద్దేశంతో స్థానిక డిపోలో గురువారం రోజున ప్రగతి చక్రం అవార్డు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని డిపో మేనేజర్ రఘు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరూ బాగా పనిచేసి ప్రయాణికుల మన్ననలతో పాటుగా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు.సిద్దిపేట మరియు దుబ్బాక డిపోలో అన్ని స్థాయిలో ఫిబ్రవరి,మార్చి రెండు మాసాలకు గాను 92 మంది ఉద్యోగులు మెరుగైన సేవలు గుర్తించి వారికి అభినందన పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పనిచేసి సిద్దిపేట/దుబ్బాక డిపోలను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మహేశ్వరి, అసిస్టెంట్ ఇంజనీరు రంజిత్ కుమార్,దుబ్బాక సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కనక లక్ష్మి,సూపర్వైజర్లు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోతంశెట్టిపల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ




కొల్చారం మేజర్ న్యూస్.... మెదక్ జిల్లా కుల్చారం మండలంలోని యువత ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు జమ్మూ కాశ్మీర్ పహల్గం లో హిందూ యాత్రికులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా బుధవారం మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో పోతంశెట్టిపల్లి కెనరా బ్యాంకు నుండి టీ–జంక్షన్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ అమానవీయ ఘటనకు సంఘీభావం తెలపారు. భవిష్యత్తులో ఏదైనా దాడి జరపాలంటే భయపడేలా ఉగ్రమూకలను అంతమొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దాడిని దేశం అంతా ఖండిస్తుందని ప్రాణాలు కోల్పోయిన అమరులందరికి అశ్రునివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బిజెపి అధ్యక్షులు హరీష్ బిజెపి మాజీ అధ్యక్షులు దయాకర్ కొమ్ముల రాజు నర్సింలు కన్నయ్య దుర్గాప్రసాద్ లక్ష్మీనారాయణ శ్రీనివాస్ ప్రదీప్ తిరుపతి సత్తి ప్రవీణ్ శ్రీనివాస్ వెంకట్ తేజ శ్రీహరి వెంకటేశం సిద్దు తదితరులు పాల్గొన్నారు

# నోటీసులకే పరిమితమైన అధికారులు


**-విచారణ పేరుతో కాలయాపన**


**- కలెక్టర్ కు నివేదికలు ఇస్తున్నాం అంటున్న అధికారులు**

**- సంవత్సరాలు గడుస్తున్న అక్రమాలపై చర్యలు శూన్యం**

కొండాపూర్ మేజర్ న్యూస్ :– అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ కొండాపూర్ మండలంలోని వెంచర్స్ అర కొర అనుమతులతో యదేచ్ఛగా సంవత్సరాల పాటు అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులకు రెవెన్యూ. ఇరిగేషన్. పంచాయతీ. డి టి సి పి డిస్టిక్ టౌన్ ప్లానింగ్ కమిషన్ అధికారులకు అక్రమాలు జరుగుతున్నాయని పూర్తి అనుమతులు లేకుండానే వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లు అమ్ముకుంటున్నారని వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. వార్తాపత్రికల్లో కథనాలు రాస్తే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న పంచాయతీ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి నుండి జిల్లా పంచాయతీ అధికారి వరకు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన నోటీసులు ఇచ్చాం విచారణ చేపడుతున్నాం కలెక్టర్ కు నివేదికలు పంపుతున్నాం అంటూ కాలయాపన చేస్తున్నారు. గంగారంలోని చైతన్య వెంచర్. మహ్మదాపూర్. రీతిర. మునిదేవుని పల్లి. మాచేపల్లి. మనసాన్పల్లి. కొండాపూర్. మల్కాపూర్. గ్రామాల రెవెన్యూ పరిధిలో వందల ఎకరాల్లో వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. గేటెడ్ కమ్యూనిటీ అనుమతులు లేకున్నా వెంచర్ల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి చుట్టుపక్కల ఉన్న రైతులకు పొలాలకు వెళ్లేందుకు దారి లేకుండా చేస్తున్న సంఘటనలు చాలానే ఉన్నాయి. వీటిపై జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన వెంచర్ ఉన్న గ్రామాల కార్యదర్శులకు మెమోలు జారీ చేసిన అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యం. వెంచర్లలో ఇరిగేషన్ కాలువలు . కుంటలు. పూడ్చివేసి రోడ్లు వేస్తున్నారు. కలెక్టర్ స్పందించి జరుగుతున్న అక్రమాలపై తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న వెంచర్లపై నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు .







# సిద్ధార్థ విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలు



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలను బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గూడ శంకర్ రెడ్డి అధ్యక్షతనగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ సింహాచలం మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు ప్రతిష్టలను తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు తమ ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మీనాంజనేయులు, పాఠశాల కరస్పాండెంట్ గూడ అనిత, ట్రస్మా జిల్లా అధ్యక్షులు నాగిడి నరసింహారెడ్డి, పబ్బోజు సత్యం, అక్బర్ ఆలీ, ఇన్చార్జి లక్ష్మి, ఉపాధ్యాయులు యాదగిరి, శ్రీకాంత్, రమణ, రేణుక, సుజాత, సాహిత్య, జ్యోతి, అనూష, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# పోషణ అభియాన్ పై అవగాహన సదస్సు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో గురువారం శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి,అధ్యక్షతన పోషన్ పక్వడా,బేటీ బచావో -భేటీ పడవోకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రాజిరెడ్డి, తహసిల్దార్ రమ్యశ్రీ, ఐసిడిసి సూపర్వైజర్ స్వరూప,హాజరై జ్యోతి ప్రజ్వాలన చేపట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకహారం వలన కలిగే లాభాలు ఆడపిల్లల పైన జరిగే అఘాయిత్యాల, బాల్య వివాహలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి పిల్లలకు పోషకాహారం బాలామృతం వంటి బలమైన ఆహర పదార్థాలను అందించి అంగన్వాడి సెంటర్ అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అనంతరం,శ్రీమంతాలు, అన్నప్రాసన,అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించి,కార్యక్రమానికి వచ్చిన అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరి ప్రియ, ఎంపీఓ ప్రవీణ్,చేగుంట



సిడిపిఓ షైనీ,భారతి, జిల్లా కోఆర్డినేటర్ సంతోష్, కార్యదర్శులు నర్సింలు,వెంకట నరసింహారెడ్డి,ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు,తదితరులుపాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి :మండల విద్యాధికారి వరదరాజు




మద్దూరు/మేజర్ న్యూస్ : సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ వరదరాజు అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాల, గాగిల్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపులను ఎంఈఓ వరదరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా మంచి విషయాలను అలవర్చుకునేందుకు సమ్మర్ క్యాంపులు దోహదపడతాయన్నారు. ఉపాధ్యాయులు తమ అమూల్యమైన సమయాన్ని విద్యార్థులకు కేటాయించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ హరి ప్రసాద్, వంటేరు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు మల్లేశం, నరసింహులు, కామిడీ శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, తిరుమలేష్, ఇమ్మడి రామ్ రెడ్డి, బాల భాస్కర్, వెంకట్ రాజు, బాలరాజు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ



మద్దూర్/మేజర్ న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మద్దూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో రామకృష్ణ అన్నారు. గురువారం మద్దూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మూడు ఐకెపి కేంద్రాలు ఏడు పిఎసిఎస్ కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరించడం జరుగుతుందన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని తేమశాతం లేకుండా విక్రయించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320 రూపాయలు ధర ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించి కొను గోలు కేంద్రానికి ధాన్యం తీసుకు రావాలని సూచించారు. దళాలను ఆశ్రయించి ఎవరు మోసపో కూడదని కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధర పొంది లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు, ఐకెపి నిర్వాహకులు కనక లక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి కాపర్ వైండింగ్ చోరీ



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని సలాకాపూర్ గ్రామంలో కామిడి వెంకటరెడ్డి బావి దగ్గర ఏర్పాటు చేసిన ఎస్ ఎస్-27, 25 కే.వి డి టి ఆర్ ను బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ కోర్ వైర్ వైండింగ్ దొంగిలించారు. స్థానిక రైతుల సమాచారం మేరకు విద్యుత్ లైన్మెన్ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాన్స్ఫార్మర్ ను పరిశీలించి చూడగా ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్ వైండింగ్ దొంగిలించినట్లు గుర్తించి మండల ఇన్చార్జి ఏఈ కె రాజుకు సమాచారం అందించారు. దీంతో మండల ఇంచార్జ్ ఏ ఈ జరిగిన సంఘటనపై మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఏఈ రాజు తెలిపారు.



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండలం కు ఇటీవల బదిలీపై వచ్చిన కొండాపూర్ తహసిల్దార్ అశోక్ ఉప తహసిల్దార్ మల్లేశం ఇటీవల బాధ్యతలు తీసుకున్న మర్యాదపూర్వకంగా ఎమ్మార్వో కార్యాలయంలో బి ఆర్ ఎస్ నాయకులు డీ . ప్రేమానందం మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ అండ్ మోనిటరింగ్ కమిటీ డైరెక్టర్ డి జానయ్య, డీ.ధర్మయ్య, డీ . మహేష్, డి, ప్రకాష్ తదితరులు ఎమ్మార్వో కార్యాలయంలో కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ గ్రామంలో గురువారం శ్రీ కాశీ విశ్వనాథ అభయాంజనేయ స్వామి 18 వ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొమురయ్య, నారగౌడ్,నర్సింలు, పెద్ద నారాగౌడ్,యాదగిరి,బిక్షపతి కనకరాజు,దావీజ్,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కట్టమైసమ్మకు బోనాలు



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మల్కాపూర్లో కట్టమైసమ్మకు బోనాల వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామ పురవీధులగుండా యువకుల నృత్యాలు, కేరింతల మధ్య గ్రామశివారులోని అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకెల్లి సమర్పించారు. ఈ ఏడాది పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం, చీరలను సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు.

## నేడు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కొల్చారం మేజర్ న్యూస్ :మెదక్ జిల్లా కొల్చారం మండల రైతు సోదరులకు బారాస నాయకులకు కార్యకర్తలకు తెలియజేయునది ఏమనగా నేడు మధ్యాహ్నం 12 గంటలకు రాంపూర్, తుక్కాపూర్, పైతర, కోనాపూర్ మరియు వైమాందాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి నర్సాపూర్ శాసనసభ్యురాలు కరకమలములచే వరికొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుంది కావున ప్రస్తుత సొసైటీ చైర్మన్ లు,బారాస నాయకులు, కార్యకర్తలుపెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము కొల్చారం మండలం యువత అధ్యక్షులు సంతోష్ రావు.

# భూ వివాదాల పరిష్కారమే భూభారతి చట్టం లక్ష్యం

## : రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్

◆ భూ భారతి చట్టం అందరికీ అనుకూలం ◆ ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకూడదు ◆ ప్రభుత్వ భూములు కాపాడుకోవాలి ◆ ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తాం ◆ నష్టం జరిగిన రైతులను ఆదుకుంటాం ◆ భూమి పై అవగాహన ఉన్న వారి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం ◆ భూ భారతి 2025 చట్టం పై అవగాహన కల్పిస్తున్నాం : జిల్లా కలెక్టర్.మను చౌదరి ◆ ఈ నెల 17 నుండి 30 వరకు అవగాహన సదస్సులు ◆ ఏప్రిల్ 14 న భూ భారతి పోర్టల్ ప్రారంభం ◆ రికార్డుల్లో సవరణకు ఆప్షన్ ఉంది ◆ సర్వే హద్దులపై భూదార్ కార్డు వస్తుంది

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రెవెన్యూ శాఖ పక్షాన గతంలో ఉన్న ధరణి ద్వారా ఎలా నష్టం జరిగిందో పూర్తి గా ప్రక్షాళన చేసి కొత్తగా భూ భారతి చట్టాన్ని తేవడం జరిగిందని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గురువారం రోజున జిల్లా పరిధిలోని అక్కన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన కొత్త ఆర్. ఓ.ఆర్ చట్టం భూ భారతి 2025 పై రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి అంటేనే ఆత్మగౌరవం అలాంటి భూమి వివాదాల్లో ఉండడం తదితర అంశాల పరిష్కారానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు.ధరణి పేరు



మీద 30 లక్షల మంది భూ సమస్యల పరిష్కారానికి పిటిషన్ పెట్టుకున్నారని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రికార్డులు ఉండేలా భూ భారతి ఉపయోగపడుతుందన్నారు.30 సంవత్సరాల క్రితం అమ్మిన భూమి ధరణి లో మళ్ళీ పాత యజమాని పేరు రావడం వల్ల పంచాయితీ లు గొడవలు జరుగుతున్నాయని అన్నారు. అందరికీ అనుకూలంగా ఉండేలా ప్రభుత్వం భూ భారతినీ తీసుకొచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహిస్తుందన్నారు.

భూమి ట్రాన్జెక్షన్స్ పారదర్శకంగా ఉండేలా చట్టం తెచ్చామన్నారు. గతంలో నోటి మాట మీద భూములు మార్పులు ఉండేవనీ తరువాత ప్రమిసారి నోట్లు , రిజిస్ట్రేషన్ లు వచ్చాయన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కు గురై అన్యాయక్రంతం అయ్యాయనీ తెలిపారు.ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే మంచిది కాదనీ..అలాంటివి జరిగితే జిల్లా కలెక్టర్ పిర్యాదు చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ భూములను కాపాడుకోవాలన్నారు.ప్రభుత్వ భూములను అభివృద్ధికి వాడుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాకు



గురైతే భవిష్యత్ లో శ్మశాన వాటిక కు కూడా భూములు దొరకవున్నారు.త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందన్నారు. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని తెలిపారు. నష్టం జరిగిన రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.భూ శిస్తు ఉంటే మా భూమి అనేది తెలుస్తుంది అని కొంత మంది రైతులు సదస్సు దృష్టికీ తీసుకొచ్చినట్టు తెలిపారు భూమి పై అవగాహన ఉన్నవారి సలహాలు సూచనలు కూడా స్వీకరిస్తామన్నారు.

**జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి మాట్లాడుతూ...** భూ భారతి 2025 చట్టం పై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ నెల 17 నుండి 30 వరకు భూ భారతి పై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఏప్రిల్ 14 న భూ భారతి పోర్టల్ ప్రారంభమైందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే భూ భారతి చట్టం లో సవరణ ఆప్షన్ ఉందన్నారు. లోటు పాట్లు ఏర్పడితే ఆర్ డి ఓ దగ్గర ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. భూసమస్యలు పరిష్కరించడానీకే భూ భారతి చట్టం వచ్చిందన్నారు.భూ రికార్డుల్లో ఎవరి పేరు ఉంది ..ప్రభుత్వ భూమిగా , ఆసైన్డ్ భూమిగా ఎలా మారింది అనే దానిపై ఈ చట్టంలో అన్ని రికార్డులు పహాని తదితర కాపీలు తీసుకోవచ్చన్నారు. రైతులు లాయర్లను సంప్రదించవలసిన అవసరం లేదన్నారు.డాక్యుమెంట్ తెస్తే సమస్య అక్కడే పరిష్కారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,ఆర్ డి ఓ రామ్మూర్తి,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,సింగిల్ విండో ఛైర్మన్ శివయ్య,సిద్ధిపేట ఆర్ టి ఏ సభ్యులు సూర్య వర్మ తో పాటు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు ,కార్య కర్తలు, రైతులు పాల్గొన్నారు.

# భూ భారతి - 2025 పై రైతు అవగాహన సదస్సు

*- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభం.- సమావేశంలో పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ కృష్ణ రైతులు*

వెల్దుర్తి మేజర్ న్యూస్...తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూభారతి చట్టంపై కళా ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు భూ భారతి చట్టంపై సందేశం రైతులకు వినిపించారు. భూ భారతి పై రైతు అవగాహన సదస్సు లో భాగంగా రైతులకు భూ సమస్యలు సందేహాల పై అనుమానాలను నివృత్తి చేసిన అధికారులుజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం మీ అందరికీ అనుకూలంగా ఉండే భూ భారతి తీసుకొచ్చింది ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహిస్తుందిరెవెన్యూ శాఖ పక్షాన గతంలో ఉన్న ధరణి ద్వారా ఎలా నష్టం జరిగిందో ఇప్పుడు కొత్తగా భూ భారతి చట్టాని తీసుకొచ్చింది భూ భారతి చట్టంలో రికార్డుల్లో సవరణ చేయడానికి ఆప్షన్ ఉంది ప్రజా వాణి లో ధరణి






లో తప్పు పడిన పేర్లు తొలగించే ప్రయత్నం చేసిన కాలేదు.. ఇప్పుడు తప్పుగా వచ్చిన రికార్డులు ఉన్న పేరు ఇద్దరిని పిలిచి నెల రోజుల్లో సమస్య పరిష్కారం చేయవచ్చుభూమి అంటేనే ఆత్మగౌరవం అలాంటి భూమి వివాదాల్లో ఉండడం తదితర అంశాల పరిష్కారానికి ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. మ్యుటేషన్ ,రిజిస్ట్రేషన్ , ఫోర్జరీ , కబ్జా లాంటివి తహశీల్దార్, ఆర్డీవో,కలెక్టర్ స్థాయిలో అయిపోతుందని తెలిపారు. భూ రికార్డుల్లో ఎవరి పేరు ఉంది.. ప్రభుత్వ భూమి గా ఎలా మారింది,అసైన్డ్ భూమి గా ఎలా మారింది అనే దానిపై ఈ చట్టంలో అన్ని రికార్డులు పహాని తదితర కాపీలు తీసుకోవచ్చు అని సుదీర్ఘంగా వివరించారు.

# అక్షయను అభినందించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

## - అక్షయ కు ఇంటర్ లో 977/1000 మార్కులు



పటాన్ చెరు మేజర్ న్యూస్...పటాన్ చెరు మండలం ముత్తంగి లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి పూర్తిచేసి ఇటీవల విడుదలైన ఫలితాలలో 1000 మార్కులకు గాను 977 మార్కులు సాధించి టాపర్ గా నిలిచిన మంగలి అక్షయను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం అభినందించారు. సంగారెడ్డిలో నిరుపేద కుటుంబానికి చెందిన మంగలి పద్మ శ్రీశైలం దంపతుల అక్షయ ఇంటర్ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అక్షయను కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అభినందించి స్వీట్లు తినిపించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అక్షయకు కలెక్టర్/ డాక్టర్ కావాలని సూచించారు. ఈ సందర్భంగా అక్షయ మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఫలితాలలో 977 మార్కులు రావడం సంతోషంగా ఉందన్నారు తనకు ఈ మార్కులు రావడానికి లెక్చరర్లు, ప్రిన్సిపల్ కృషి చేసినట్లు తెలిపారు. ఇంటి కి దూరంగా ఉన్న పట్టుదలతో చదువుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో డాక్టర్ కావాలని అనుకుంటున్నాట్లు ఎంబిబిఎస్ చదవడానికి ప్రభుత్వం కూడా సహకరిస్తే తప్పకుండా విజయం సాధిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, కార్యదర్శి శ్రీశైలం యువత ప్రధాన కార్యదర్శి రాము యువత అధ్యక్షుడు ఆంజనేయులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆవులను చోరీకి పాల్పడ్డ గుర్తు తెలియని వ్యక్తులు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: రెండు ఆవులను చోరీ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు పాల్పడ్డారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్న కిష్టాపూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. రెడ్డవైన పరుశరాములు తండ్రి చంద్రయ్య,బుధవారం తన వ్యవసాయ పొలం వద్ద ప్రతిరోజు లాగే రాత్రి సమయంలో పోలం వద్ద కట్టేసి ఇంటికి వచ్చాడు.తెల్లవారుజామున పొలం వద్ద చూసేసరికి ఆవులు కనిపించకపోవడంతో చుట్టు పక్కల ప్రాంతంలో వెతికిన దొరకలేదు.కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# చేర్యాల బార్ అసోషియోషన్ ఆద్వర్యంలో పహల్గామ్ అమరులకు ఘన నివాళులు



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల బార్ అసోషియోషన్ ఆద్వర్యంలో గురువారం పహల్గామ్ అమరులకు కోర్టు ఆవరణలో ఘన నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో గౌరవ న్యాయమూర్తి కృష్ణ తేజ మరియు కోర్టు సిబ్బంది పాల్గన్నారు. అనంతరం బార్ అసోషియోషన్ ఆద్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో చేర్యాల బార్ అసోషియోషన్ అధ్యక్షులు ఆరెళ్ళ వీరమల్లయ్య , సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గన్నారు

# రైతు శ్రేయస్సు కోసమే భూ భారతి చట్టం : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## ● భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
## ● ప్రతి రైతు భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

రామాయంపేట మేజర్ న్యూస్ : భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి నూతన భూ భారతి – ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం, జిల్లాలోని నిజాంపేట మండల కేంద్రం రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లిభూ భారతి – ఆర్ఓఆర్ చట్టంపైలి అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ సదస్సుకు ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీవో రాజిరెడ్డి , ఎంపీఓ ప్రవీణ్, మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి ప్రజా ప్రతినిధులు రైతులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు ప్రజలు అడిగిన పలు సమస్యలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టంతో రైతుల భూములకు భద్రత లభిస్తుందన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి నిపుణుల కమిటీతో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, పటిష్టమైన చట్టాన్ని రూపొందించి, అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, ఇప్పుడు ఈ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. భూ సమస్యలపై రైతులు మీ–సేవాలో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.

. ధరణిలో అప్పీల్ చేయడానికి అవకాశం లేదని, సివిల్ కోర్టుకు వెళ్లాలని, ఈ భూ భారతి చట్టంలో తహసీల్దార్ నుంచి ఆర్డీఓ, ఆర్డీఓ నుంచి కలెక్టర్, కలెక్టర్ నుంచి ల్యాండ్ ట్రిబ్యునల్ కు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. ఈ చట్టం ద్వారా రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని పేర్కొన్నా రు. ఈ నెల 29వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా భూ భారతి అవగాహన సదస్సులను పూర్తిచేసుకుంటామని, మే 1వ తేదీన జిల్లాలోని ఒక మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద ప్రారంభించుకుంటామని, జూన్ మొదటి వారంలో ఈ భూ భారతి చట్టం జిల్లా మొత్తం అమల్లోకి





వస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామ సభలు నిర్వహించి, రైతుల నుంచి తమ సమస్యల వివరాలను సేకరించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సదస్సులో ఇతర సంబంధిత అధికారులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించాలి

## : జిల్లా కలెక్టర్....మను చౌదరి





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి సంబంధిత అధికారులను మరియు బ్యాంకులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు మరియు బ్యాంకర్లతో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకువచ్చిందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ద్వారా దాదాపు 60 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వారిలో నుండి జిల్లాకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం శాఖల వారీగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఈ నెల 25 న మండల స్థాయిలో ఎంపీడీవోలు, బ్యాంకారులు సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖలు మరియు బ్యాంకులవారీగా దరఖాస్తుల స్క్రుటిని నిర్వహించాలని అన్నారు. ఎస్బిఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మరియు యూనియన్ బ్యాంకులలో ఎక్కువ దరఖాస్తులు వచ్చాయని లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అన్నారు. సంబంధిత శాఖల వారీగా మరియు బ్యాంకర్ల వారీగా సిద్ధం చేసిన లబ్ధిదారుల జాబితాను మే 21వతేదీలోగా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం హరిబాబు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ, సెట్విన్, పరిశ్రమలు శాఖల అధికారులు, బ్యాంకర్లు, నాబార్డ్ ఏజీఎం తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నగల్ గిద్ద మండల కేంద్ర పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'భూ భారత' చట్టం భూమి హక్కుల రికార్డు – 2025 మండల స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు అదనపు కలెక్టర్ డి.మాదురి నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం కలెక్టర్ వల్లూరి క్రాంతి ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పొరపాట్లకు తావు లేకుండా భూభారతి చట్టం తీసుకువచ్చాం పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది ప్రజలు మరియు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో







భాగంగా ధరణి పోటాను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదని ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు ఎంతోమంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూభారతి చట్టం తెచ్చామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు భూభారతి చట్టంలో తీసుకువచ్చిన మార్పులను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించి రైతులను చైతన్యం చేయాలని ఆయన కోరారు అధికారులు తప్పు చేస్తే సహించేది లేదన్నారు నగల్ గిద్ధ మండలంలోని అనేక గ్రామాలలో గతంలో బిఆర్ఎస్ నాయకులు ఎంతోమంది అమాయకమైన ప్రజల నుండి వారిని బెదిరించి వారిపై కేసులు పెట్టి మరి భూములను రైతుల నుండి ప్రజల నుండి కబ్జాలకు పాల్పడ్డారు అలాంటి భూములకు ఈ భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అలాంటి సమస్యలు ఉన్న ఈ భూభారతి చట్టం ద్వారా సమస్య పరిష్కారానికి ఎంతో సులువుగా ఉంటుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అనంతరం నగల్ గిద్ధ ఎంఈఓ కార్యాలయానికి కలెక్టర్ వల్లూరి క్రాంతి మరియు ఎమ్మెల్యే సంజీవరెడ్డి అదనపు కలెక్టర్ డి.మాధురి వెళ్ళి సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు నా,ఖేడ్ ఆర్డివో అశోక్ చక్రవర్తి మరియు రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొడకండ్ల గ్రామ పాఠశాలలో ఉచిత సమ్మర్ క్యాంపు



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్ల గ్రామంలో ఉచిత సమ్మర్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. పిల్లల్లో నైపుణ్యాన్ని, సృజనాత్మకతను, ఆలోచన శక్తిని, సామర్థ్యాలను వెలికి తీసే దిశగా, పెంపొందించే దిశగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామ పాఠశాలలో సమ్మర్ క్యాంపుకు వేదిక అయింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. మొదటిరోజు విద్యార్థులకు శ్లోకాలు, ఇంగ్లీష్ ఆల్ఫాబెట్స్, డ్రాయింగ్ షేడింగ్, యోగా, ఆటలాడించడం చివరికి రాగిజావ తో ముగించడం జరిగింది అని తెలిపారు. పిల్లలు ఎంతో ఆసక్తితో ఆనందంతో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెహల, కల్పన, సాధన పాల్గొన్నారు.




# ఓంకార్ నగర్‌లో ఐరిస్ ఫ్లోరెట్స్ ద హ్యాపీ ప్లే స్కూల్ ప్రారంభం

- గురువులతో పాటు సమాజం పట్ల గౌరవం – దేశం పట్ల భక్తి కల్గి ఉండాలి
- పాఠశాలలతో పాటు ఇల్లు కూడా సంస్కారాలు అందించే వేదిక కావాలి
- విధ్యార్థుల ఉన్నతిలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులది కూడా కీలక పాత్ర
- ఐరిస్ ఫ్లోరెట్స్ ద హ్యాపీ ప్లే స్కూల్ ప్రారంభోత్సవంలో డి.సి.పి ప్రవీణ్‌కుమార్







వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఓంకార్‌నగర్ కాలనీలో ఐరిస్ ఫ్లోరెట్స్ ద హ్యాపీ ప్లే స్కూల్ ప్రారంభమయంది. ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్‌కుమార్, ఐరిస్ ఫ్లోరెట్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శిరీష్ తుర్లపాటి, అకడమిక్ డైరెక్టర్ రాధిక తుర్లపాటి లు ముఖ్య అతిధులుగా హాజరై పాఠశాలను ప్రారంభించారు. విధ్యార్థులకు విద్యతో పాటు సంస్కృతి సంప్రదాయాలను చిన్నప్పటి నుంచే నేర్పించి ఉత్తములుగా తీర్చి దిద్దాలని ఈ సందర్భగా డిసిపి ప్రవీణ్‌కుమార్ పాఠశాల మేనేజ్‌మెంట్‌కు సూచించారు. గురువుల పట్ల గౌరవం అనే గొప్ప భావనను కోల్పోతున్న ఈ తరం కొందరు పిల్లలపై తల్లిదండ్రులు, సమాజం అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. సంస్కారాలు ఇచ్చేది పాఠశాలలే కాదు ఇల్లు కూడా అనేభావన అందరిలో రావాలని సూచించారు. సమాజం పట్ల గౌరవం, దేశం పట్ల భక్తి కల్పించే విధంగా పిల్లలను ఉత్తములుగా తీర్చి దిద్దాలని డిసిపి సూచించారు. ఐరిస్ ఫ్లోరెట్స్ ద హ్యాపీ ప్లే స్కూల్ డైరెక్టర్ సుజయ్ కిరణ్ మాట్లాడుతూ దేశంలో 150 పైగా ఐరిస్ ఫ్లోరెట్స్ ప్లే స్కూల్స్ ఉన్నాయని పిల్లలకు చిన్నతనం నుంచే అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించే విధంగా తమ పాఠశాల ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సి.ఐ శ్రీనివాస్‌రావు, మిహిరాస్ ఎడ్యుకేర్ సొసైటీ జనరల్ సెక్రటరీ ఉదయ్‌కిరణ్, పాఠశాల డైరెక్టర్ సుజయ్‌కిరణ్, పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# స్పామ్ కాల్స్‌పై కఠినంగా కొత్త ఫీచర్లతో ముందుకొస్తున్న ఎయిర్‌టెల్




ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : స్పామ్ కాల్స్, మోసపూరిత సందేశాలకు చెక్ పెట్టేందుకు భారతీ ఎయిర్టెల్ కొత్త ఆవిష్కరణలు చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సాంకేతికతను ఉపయోగిస్తూ, స్పామ్ గుర్తింపు సామర్థ్యాన్ని మరింత విస్తరించింది. అంతర్జాతీయ నెట్వర్క్ల నుంచి వచ్చే స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్లను గుర్తించి కస్టమర్లకు స్థానిక భాషల్లోనే అలర్ట్స్ ఇస్తోంది.తెలుగు తో పాటు మరొక తొమ్మిది భారతీయ భాషల్లో ఈ స్పామ్ అలర్ట్ ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే 27.5 బిలియన్లకు పైగా స్పామ్ కాల్స్ను గుర్తించి కస్టమర్లను అప్రమత్తం చేసిన ఎయిర్టెల్, ఇప్పుడు ఈ ఫీచర్లను అన్ని ఆండ్రాయిడ్ వినియోగదారులకు ఉచితంగా, ఆటోమేటిక్గా యాక్టివేట్ చేస్తోంది.ఇదిలా ఉంటే, విదేశీ నెంబర్ల ద్వారా వచ్చే స్పామ్ కాల్స్ గత ఆరు నెలల్లో 12 శాతం పెరిగినట్టు సంస్థ వివరించింది. దీనికి కట్టడి వేయడమే లక్ష్యంగా, ఎయిర్టెల్ తమ ఏఐ సాధనాలను మరింత అభివృద్ధి చేసింది. ఇకపై అంతర్జాతీయ మెసేజ్లు, కాల్స్కి ముందుగానే హెచ్చరికలు అందించనుంది.భారతీ ఎయిర్టెల్ మార్కెటింగ్ డైరెక్టర్ సిద్ధార్థ్ శర్మ మాట్లాడుతూ, కస్టమర్ల భద్రత మా ప్రాధాన్యం. వారి భాషలోనే హెచ్చరికలు ఇచ్చేలా ఫీచర్లను అభివృద్ధి చేయడం ద్వారా మేము మరింత సమర్థవంతమైన సేవల్ని అందించగలుగుతాము అని తెలిపారు.

# మదీనగూడాలోని అంకుర ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ




మియాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. మదీనగూడాలోని అంకుర ఆస్పత్రిలో గత నెలలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మదినగూడ అంకుర ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల సర్టిఫికెట్స్ పరిశీలించారు. అయితే పిడియాట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్న కలపాల భరత్ కుమార్ వ్యక్తి డాక్టర్ సర్టిఫికేట్లు నకిలీవని, ఆయన అర్హత లేకున్నా చిన్న పిల్లలకు వైద్యం చేస్తున్నాడని గుర్తించారు. భరత్ కుమార్ ఎంబీబీఎస్ అర్హత సాధించకుండానే విదేశీ వైద్య గ్రాడ్యుయేట్ పరీక్ష రాసి, తెలంగాణ వైద్య మండలి నుంచి రిజిస్ట్రేషన్ లేకుండానే ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్ అని చెప్పుకుంటున్నాడని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ అధికారుల దృష్టికి వచ్చింది. అంకుర ఆస్పత్రిలో పీడియాట్రిక్ విభాగంలో డ్యూటీ మెడికల్ ఆఫీసర్ (డీఎంఓ) గా పనిచేస్తున్నారు. అయితే ఆయన విదేశీ వైద్య గ్రాడ్యుయేట్లకు అవసరమైన తప్పనిసరి పరీక్షలో ఉత్తీర్ణులు కాలేదు, అలాగే తెలంగాణ వైద్య మండలి (టీజీఎంసీ) లో నమోదు చేసుకోలేదు. అయినప్పటికీ, ఆయన వైద్యం చేస్తున్నట్లు తేలింది.భరత్ కుమార్ నకిలీ సర్టిఫికెట్స్తో అంకుర ఆస్పత్రిలో జాయిన్ అయినట్లు వెల్లడైంది. ఈ నకిలీ వైద్యుడు, డాక్టర్ భైరం భరత్ కుమార్ అనే అసలైన వ్యక్తికి సంబంధించిన రిజిస్ట్రేషన్ నెంబర్ వాడుతున్నాడని, చివరికి తన తండ్రి పేరు సైతం నకిలీ అని తేలింది. భరత్ కుమార్ నకిలీ సర్టిఫికెట్స్ లో 2016 నుండి 2026 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉందని, కానీ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ప్రకారం 5 ఏళ్లకు మాత్రమే చెల్లుబాటు అయ్యే కాలం ఉంటుందని. దాన్ని పూర్తిగా విస్మరించిన అంకుర ఆసుపత్రి యాజమాన్యం ఎటువంటి సర్టిఫికెట్స్ చెక్ చేయకుండా విధుల్లోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే కంపాల భరత్ కుమార్ వినియోగిస్తున్న రిజిస్ట్రేషన్ నెంబర్ భైరం భరత్ కుమార్ది అని మెడికల్ కౌన్సిల్ అధికారులు గుర్తించారు. అయితే వీరిద్దరి మధ్య స్నేహం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంకుర హాస్పిటల్ లో పని చేస్తున్న అందరి డాక్టర్ల డేటా చెక్ చేసే పనిలో పడ్డారు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు. కలపాల భరత్ కుమార్ ఎప్పుడు జాయిన్ అయ్యాడు.ఎన్ని రోజులు విధులు నిర్వహించారు. ఆయనకు ఇచ్చిన జీతం ఎంత. అయన చేసిన ట్రీట్మెంట్ లో ఎటువంటి ఫిర్యాదులు వచ్చాయి. ఏంటి అనేదానిపై మెడికల్ కౌన్సిల్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. అంకుర ఆస్పత్రిలో ఫేక్ పిడియాట్రిక్ డాక్టర్ భాగోతం పై మియాపూర్ పోలీసులకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు ఫిర్యాదు చేయగా కంపాల భరత్ కుమార్ పై పోలీసులు ఎఫ్ఐఆర్ నెంబర్ 423/2025 నమోదు చేసి సెక్షన్ 319(2), 318(4), 338,336 (3), 34(2), బీఎన్ ఎఎస్, 22 టీఎంపీఆర్, 34 రెడ్ విత్ డబ్ల్యూ 54 ఎన్ఎంసీఎ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆయితే నకిలీ డాక్టర్ కంపాల భరత్ కుమార్ మాత్రం తానే మోసపోయానని అధికారుల విచారణలో చెప్పినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ గురువారం సాయంత్రం మల్కాజిగిరి చౌరస్తాలో 'సిటీ సిటిజన్ అసోసియేషన్' హైదరాబాద్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయి ల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చిట్టి వీరయ్య, రమేష్, నర్సింహారెడ్డి, మల్లేష్, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు **– మల్కాజిగిరి, మేజర్ న్యూస్**




# రైల్వే అధికారులతో కార్పొరేటర్ శ్రవణ్ భేటీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ సూచన మేరకు, రైల్వే అడిషనల్ డిజిఎం ఉదయ్ కుమార్ ను మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, ఎంపీ ఈటల పిఎస్ రాజు కలిశారు. రైల్ నిలయంలో వారి కార్యాలయంలో భేటీ అయ్యారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియో జక వర్గంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న రైల్వే సమస్యలను కార్పొరేటర్, రైల్వే అధి కారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. ప్రధానంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వాజ్ పేయ్ నగర్ లో ఆర్ యుబి, ఆనంద్ బాగ్ లో రైల్వే స్టేషన్ తదితర సమస్యలను ప్రస్తావించారు. దీనికి స్పందించిన రైల్వే అధికారులు మాట్లా డుతూ.. ఈ పనులు పూర్తి స్థాయి మంజూరు కు రైల్వే బోర్డుకు పంపినట్లు తెలిపారు. మం జూరైన, పనులు పూర్తయినా ఆర్ కే నగర్ స్టేషన్ ను, బుకింగ్ కౌంటర్ ను త్వరలోనే ప్రారంభిస్తామని రైల్వే అధికారులు తెలిపారు.

## మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ 16వ వార్షికోత్సవం

ఈనెల 27న ఆదివారం మెగా రక్తదాన శిబిరం



వనస్థలిపుర ం,మేజర్‌న్యూస్ఃమదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ 16వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీన మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సైసైటీ చైర్మన్ చేపూరి శంకర్ తెలిపారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్ పార్క్‌లో నిర్వహిస్తున్న మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కు ముఖ్య అతిధిగా శాసనమండలి సభ్యులు గోరెటి వెంకన్న హాజరు అవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు గురువారం గోరెటి వెంకన్నకు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సామాజిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాసమూర్తి అన్నారు. గురువారం నారాయణగూడ లోని రెడ్డి మహిళా కళాశాలలో బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల సదస్సు నిర్వహించారు. ఎంటర్ ప్రెన్యూర్షిప్ మరియు స్టార్టర్లు, నావిగేటింగ్ ఛాలెంజర్స్ అండ్ అచీవింగ్ సక్సెస్ అనే అంశంపై జరిగిన సదస్సుకు ప్రిన్సిపల్ డాక్టర్ అచ్యుతాదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ... విద్యార్థులు సవాళ్లను ఎదుర్కొని ఉపాధి కల్పనదారులుగా ఎదగాలని సూచించారు. ఉద్యోగాలను యాచించవద్దని పదిమందికి ఉపాధిని కల్పించే దిశగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ రేణుక సాగర్, ప్రొఫెసర్ రామకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# భారతి నగర్, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో కోటి 45 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

రామచంద్రపురం మేజర్ న్యూస్ : ప్రజల అవసరాలకు. అనుగుణంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతీ నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీలో 44 లక్ష రూపాయలతో చేపట్టనున్న పార్క్ ప్రహరీ గోడ నిర్మాణ పనులు, ఎల్ఐజీ కాలనీలో 23 లక్షల రూపాయలతో పార్కు పునరుద్ధరణ పనులు, హెచ్ఐజి కాలనీలో 28 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల పునరుద్ధరణ పనులు, రామచంద్రాపురం డివిజన్ పరిధిలో శ్రీనివాస నగర్ కాలనీలోని





బాలవిహార్ పార్క్ లో 50 లక్షల రూపాయలతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, జిహెచ్ఎంసి అధికారులు, ఆయా కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# సానిక్ష ఫౌండేషన్- మల్లారెడ్డి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఖాజాపూర్ తండాలో ఉచిత వైద్య శిబిరం -రోగులకు ఉచితంగా మందుల పంపిణీ

చిన్నశంకరంపేట మేజర్ న్యూస్ : చిన్నశంకరపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో సానిక్ష ఫౌండేషన్ సౌజన్యంతో మల్లారెడ్డి హాస్పటల్ వారు గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి రోగులు 170 మంది ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. అవసరమైన సిటీ స్కాన్, ఎమ్మారై స్కాన్, కంటి ఆపరేషన్ ఉన్నవారిని సోమవారం హాస్పటల్ నుండి వాహనం లో తీసుకెళ్లి కంటి ఆపరేషన్లు చేస్తామని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాగ్య సాయి, డాక్టర్ మౌశిక్ రెడ్డి, డాక్టర్ శివ, కోఆర్డినేటర్ సంజీవ్, ఫీల్డ్ ఆఫీసర్ రవి, ఫార్మాసిస్ట్ సబిత, గాయత్రి, శంకర్ నాయక్, నరేష్, తదితరులు ఉన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొల్చారం మేజర్ న్యూస్...... మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని లాంఛరంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన చైర్మన్ నాగుల గారి మల్లేశం గౌడ్ గురువారం ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ ప్రజా పాలన ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్విని చేసుకోవాలని దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా తెలియజేస్తూ ప్రతి చివరి గింజ వరకు ఈ కొనుగోలు కేంద్రం ఎప్పుడు కూడా పనిచేస్తుందని రైతుల పట్ల అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని రైతులు సమన్వయంతో అందరూ కూడా కొనుగోలు కేంద్రానికి సిబ్బందికి సహకరించగలరని. మీకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కలిగి స్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీఈఓ నవీన్ కుమార్ వైస్ చైర్మన్ తంగెళ్ల ప్రభాకర్ డైరెక్టర్లు శేరిపల్లి కేకులు చిట్యాల పోచయ్య ప్రమీల. అందుగులపల్లి శ్రీరాములు రైతులు పెద్ద గొల్ల మల్లేశం కర్రే పోచయ్య కాశమ రాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దల కిషన్ అటెండర్ కాల్వ గడ్డ యాదగిరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్బైడ్‌తో మగ్గ పెడితే కఠిన చర్యలు: అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్

సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : మామిడిపండ్లను కాల్షియం కార్బైడ్ వాడి మగ్గ పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అమృతశ్రీ స్పష్టం చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సహజసిద్ధమైన పద్ధతుల్లోనే పండ్లను మగ్గించాలని సూచించారు. కాల్షియం కార్బైడ్ వాడకం వల్ల ఆరోగ్యానికి తీవ్ర హానికరం అవుతుందని ఆమె హెచ్చరించారు. అందువల్ల మగ్గించిన పండ్లు సహజ పద్ధతిలో ఉండాలి. అలాగే, త్వరలో పండ్ల దుకాణాలపై తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పండ్ల వ్యాపారులు సహజంగా మగ్గించిన పండ్లనే విక్రయించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆమె సూచించారు.

# నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ (చెక్కు బౌన్స్)కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ ఆవరణలో ఆవరణలో తేదీ 09-06-2025 నుండి 14-06-2025 వరకు నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ ( (చెక్కు బౌన్స్ )కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోకదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి భవాని చంద్ర బ్యాంకు అధికారులు మరియు చిట్ ఫండ్స్ వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా జడ్జి మట్లాడుతు రాజీ చేయదగ్గ బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు.ఈ ప్రత్యేక లోక్ అదాలత్




నందు చెక్కు బౌన్స్ కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ శ్రీమతి జి భవానీ చంద్ర గారు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి సౌజన్య , బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి వ్యక్తి మృతి



ములుగు మేజర్ న్యూస్: మండల పరిధిలోని తునికి బొల్లారం గ్రామానికి చెందిన బద్దం బలవంచ రెడ్డి ప్రమాదవశాత్తు సంపులో పడి మృతి చెందాడు ములుగు ఎస్సై విజయ్ నారాయణ్ కథనం ప్రకారం గురువారం ఉదయం ఆరున్నర గంటలకు మండల పరిధిలోని తునికి బొల్లారం గ్రామంలో తన వ్యవసాయ భూమి వద్ద గల నేటి సంపులో ఉన్న మోటర్ నడవడంలేదని దానిని చూడడానికి సంపులోకి తొంగి చూడగా ప్రమాదవశాత్తు అట్టి సంపులో పడిపోయాడని వెంటనే అతని తమ్ముడు బద్దం కోటిరెడ్డి అక్కడికి వెళ్లి చూసి తన తండ్రికి తెలుపగా వారు వచ్చి వెంటనే ఆర్మీ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయాడని డాక్టర్లు తెలిపారని ఎస్సై అన్నారు కోటిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడమైనదని సిహెచ్ విజయ్ కుమార్ ఎస్సై తెలిపారు

# సూర్య కథనానికి స్పందన

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చింత సాయి



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలంలోని, గంగారం గ్రామాలలో ఇటీవల మరణించిన బిఆర్ఎస్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి తనయుడు చింత సాయినాథ్ పరామర్శించారు.

కొండాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కడమంచు యాదగిరి తండ్రి ఉష నాయక్ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని చింత సాయినాథ్ పరామర్శించారు.

గంగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్న కొడుకు సంతోష్ పిడుగు ప్రమాదంతో చనిపోవడంతో వారి కుటుంబాన్ని చింత సాయి నాథ్ పరామర్శించారు

మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు...బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని , కుటుంబానికి అండగా ఉంటామని చింత సాయినాథ్ భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రుక్మొద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్, నాగయ్య, నర్సింలు , ప్రభు గౌడ్,అంజిరెడ్డి, రవీందర్, గోడ ప్రభు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిట్టగోడ కూలి గర్భిణి మృతి

## బుదేరా చౌరస్తా లో గల తాజ్ రెస్టారెంట్లో ఘటన

మునిపల్లి మేజర్ న్యూస్: మండలంలోని బుధిరా చౌరస్తాలో గల ఓ రెస్టారెంట్ లో పిట్టగోడ కూలి రేకులపై పడడంతో ఓ గర్భిణి మృతి చెందిన సంఘటన బుదేరా చౌరస్తాలో గురువారం నాడు జరిగింది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన మన్నె విజయ్ కుమార్ వికారాబాద్ జిల్లా వెలిశాల గ్రామానికి చెందిన శ్రావణి 22 తో గత సంవత్సరం క్రితం పెళ్లి అయింది. అయితే ఆమె ఇటీవల గర్భం దాల్చడంతో గురువారం నాడు సదాశివపేట లో స్కానింగ్ సెంటర్ కు స్కానింగ్ చేసుకునేందుకు తన భర్తతో కలిసి వెళ్లింది. స్కానింగ్ చేసుకొని స్వగ్రామైన పోల్కంపల్లి గ్రామానికి వస్తున్న క్రమంలో భోజనం చేద్దామని బుదేరాలోని తాజ్ రెస్టారెంట్ కు వెళ్లారు. అప్పటికే గాలి వాన తో కూడిన వర్షం కురుస్తుండడంతో రేకులపై ఉన్న పిట్టగోడ ఒక్కసారిగా గర్భిణి శ్రావణి పై పడింది. దీంతో ఆమె కు తీవ్ర గాయాలు కాగా పక్కనే ఉన్న భర్త విజయ్ కుమార్ కు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో శ్రావణిని సదాశివపేట లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. విజయ్ కుమార్ కు గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృత దేహాన్ని సదాశిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచారు. కాగా మృతురాలు నాలుగు నెలల గర్భవతి మృతి చెందడంతో పోల్కంపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి,నా,ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం బోరాంచ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసి నల్ల పోచమ్మ అమ్మవారిని ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి సంగారెడ్డి జిల్లా ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని అమ్మవారిని కోరుకున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు అదనపు కలెక్టర్ డి.మాధురి ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం గ్రామ పెద్దలు మరియు ఆలయ ప్రధాన అర్చకులు వారిని







శాలువాతో సన్మానించడం జరిగింది అలాగే బోరంచ గ్రామంలోని సాంబశివాలయానికి కూడా వెళ్లి స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజి రెడ్డిపిసిసి సభ్యులు కిషన్ దిగంబర్ రావు న్యాయవాది సంగన్న మాజీ సర్పంచులు దిగంబర్ రెడ్డి బ్రహ్మానందరెడ్డి,రాజు సీనియర్ నాయకులు వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి బోరంచ గ్రామ పెద్దలు మరియు భక్తులు ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అంటేనే పేద ప్రజల సంక్షేమం

## : యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కమలాకర్ యాదవ్



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అంటేనే పేదల సంక్షేమం అని యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్ అన్నారు. దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారిని ప్రవళిక గురువారం ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటికి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల సంక్షేమానికి పాటుపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యం ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం జనగామ నియోజకవర్గంలో 3500 ఇండ్లను మంజూరు చేసి లబ్ధిదారుల సర్వే కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు : తహసిల్దార్ అశోక్

కొండాపూర్ మేజర్ న్యూస్: మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ బి.అశోక్ కార్యాలయానికి వచ్చే ప్రజల దాహం తీర్చడానికి ఏర్పాటు చేశామని,వేసవి కాలంలో ఎండ బారి నుంచి ప్రజలు తమకు తాముగా రక్షించుకోవాలని, డాక్టర్లు చెప్పే సూచనలు పాటించాలని,అత్యవసర సమయాల్లో మాత్రమే బయటికి వెళ్లాలని, బయటికి వెళ్లేటప్పుడు ఒక టవలు లేదా గొడుగును వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్, కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, రెవెన్యూ సిబ్బంది రమేష్, రవికాంత్,ఆంజనేయులు, శమ,సరిత తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ నిషేధిత గ్రామంగా మల్లేపల్లి తీర్చిదిద్దుతాం

### : గ్రామపంచాయతీ కార్యదర్శి కటకం శ్రీనివాస్

కొండాపూర్ మేజర్ న్యూస్: గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది మరియు స్వచ్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం కోసం తీర్మానం చేయడం జరిగింది మరియు వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని మంచినీటి సమస్య వస్తే ఎలా సమస్య తీర్చాలి అని ప్రణాళిక తయారు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ గ్రామప్రజలు కృష్ణ పెంటయ్య ప్రవీణ్ రాణి కమలమ్మ శాంతమ్మ సుజాతా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# అధికారి పర్యటనలో రహస్యమెందుకు?



కొండాపూర్ మేజర్ న్యూస్ : పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఏర్పాటుచేసిన గ్రామసకు సభకు హాజరైన జిల్లా పంచాయతీ అధికారులు లో డి పి ఓ సాయిబాబా డి ఎల్ పి ఓ అనిత లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వ్యవస్థ చాలా పటిష్టమైన వ్యవస్థాని దేశాభివృద్ధికి పల్లెలే పట్టుకొమ్మలని గాంధీజీ ఆనాడే గ్రామీణ వ్యవస్థ గురించి తెలిపారు అన్నారు. ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న సందర్భంగా గ్రామాలలో త్రాగునీటి. వీధిలైట్లు. మురుగు కాలువలు. గ్రామపంచాయతీ మౌలిక మల్లయ్య సదుపాయాలు. పచ్చదనం పరిశుభ్రత. వంటివి పాటించాలని. గ్రామాలలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. కొండాపూర్ మండలంలో జిల్లా అధికారులు పర్యటించిన స్థానిక అధికారులు మీడియాకు సమాచారం ఇవ్వకుండా ఉండడానికి గల కారణాలు ఏంటో దాని వెనకాల ఉన్న రహస్యం ఏమిటి స్థానిక మండల అధికారిలకే తెలియాలి జిల్లా అధికారులు ఎక్కడ పర్యటించిన కనీసం సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడం పట్ల అంతర్యం ఏమిటో వారికే తెలియాలి.

# బి ఆర్ ఎస్ చలో వరంగల్ తో తెలంగాణ లో మరో ప్రభంజనంకు శ్రీకారం

## - బి ఆర్ ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి వెల్లడి





చిన్న శంకరంపేట :మేజర్ న్యూస్ : ఈ నెల 27 ఆదివారం వరంగల్ లో జరుగబోయే బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ తో తెలంగాణ ప్రజలు మరో ప్రభంజనానీకి శ్రీకారం చుట్టనున్నారు అని మెదక్ మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ మెదక్ జిల్లాఅధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు ఈనెల 27 ఆదివారం వరంగల్ లో నిర్వహించే బి ఆర్ ఎస్ పార్టీ 25 వసంతాల రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లలో భాగంగా గురువారం నాడు ఆమె చిన్న శంకరంపేట మండలకేంద్రంలో బిఆర్ ఎస్ నాయకులు కుమార్ గౌడ్ నివాసంలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో జరిగిన సన్నాహక సమావేశం లో పాల్గన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత తెలంగాణ ప్రజల గుండె చప్పుడు కే సి ఆర్ ని చూడటానికి ఆగమవుతున్న తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకునేందు కు ఆయన ఆయన మాట వినాలని చలో వరంగల్ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి రానున్నరన్నారు ఆరు గ్యారంటీ ల పేరు తో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాదిన్నర గడిచిన ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు తెలంగాణ ప్రజలు మళ్లీ కే సి ఆర్ నాయకత్వంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలని తపిస్తున్నారని ఆమె పేర్కొన్నారు వరంగల్ సభను విజయవంతం చేయడానికి ప్రజలే స్వచ్ఛందంగా పాదయాత్ర లు సైకిల్ యాత్ర లతో తరలి వస్తున్నారని అంచనాలకు మించి భారీ ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయనున్నారని ఆమె వెల్లడించారుఈ సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ మండల్ అధ్యక్షుడు పట్లోరి రాజు సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి అంజిరెడ్డి కుమార్ గౌడ్ జమాల్పురి రమేష్ ఎంపీటీసీలు దొబ్బల సుజాత శంకర్ గొండ స్వామి యాదవ్ తాజా మాజీ సర్పంచులు సాయం పోచన్న శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీనర్సయ్య చందాపూర్ శ్రీనివాస్ తాటి కొండ స్వామి రాజ్ సుధాకర్ నాయక్ పట్టణ అధ్యక్షులు ఏమ చంద్రం ఏమశ్రీను.అత్తెల్లి నాగరాజు యాదవ్ ఇమ్మడీ నరేష్ యువత విద్యార్థి సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.